మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :318 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 18-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# తొలిరోజే బిగ్ డీల్



తెలంగాణ అభివృద్ధి కోసం ఎందాకైనా%ొ% ఎక్కడికైనా అంటోన్న సీఎం రేవంత్ జపాన్ పర్యటన కొనసాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా 8 రోజుల పాటు పర్యటించనున్నారు. ఇక జపాన్‌లో ల్యాండ్ అవ్వగానే అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం సహా అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు.సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని సీఎం రేవంత్

2లో

## భారీగా పెరగనున్న మద్యం ధరలు.

తెలంగాణలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్. ఇటీవలే బీర్ల ధరలు పెరగ్గా.. తాజాగా ఇతర లిక్కర్ ధరలు కూడా పెంచేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. అయితే బడుగు వర్గాలు ఎక్కువగా సేవించే.. చీఫ్ లిక్కర్ ధరలో ఎలాంటి సవరణ ఉండదని సమాచారం. ఎక్కువ ధరలు కలిగిన లిక్కర్ పైనే.. కాస్త పెంపు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై మదింపు జరుగుతుంది. ఎంఆర్పీ ధర ఆధారంగా రేట్ల పెంపు ఉంటుంది. బాటిల్ రేటు రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్‌పైన కనీసం 10 శాతం పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. రెండు, మూడు రకాల ధరల పెంపు ప్రపోజల్స్ అధికారులు ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. ఆయా విధానాల్లో ఎంత ఆదాయం సమకూరుతుందో కూడా రిప్రజెంటేషన్ ఇస్తారు. వాటిపై ప్రభుత్వం రివ్యూ చేసి.. ఫైనల్‌గా నిర్ణయం తీసుకుంటుంది. లిక్కర్‌పై రేట్ల పెంపు ద్వారా ప్రభుత్వ ఖజానాకి ఏడాదికి రూ. 2000 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుంది అన్నది అధికారుల అంచనా.

ఫిబ్రవరి నెలలో తెలంగాణలో బీర్ల రేట్లు పెరిగిన విషయం తెలిసిందే. దాదాపు 15 శాతం వరకు రేట్లు పెంచారు. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20

2లో



## గ్రూప్ 1 అభ్యర్థులకు హైకోర్టు షాక్..

హైదరాబాద్, ఏప్రిల్ 17: తెలంగాణ గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికై.. నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు షాకింగ్ న్యూస్ ఇది. గ్రూప్ 1 పోస్టుల భర్తీ విషయంలో రాష్ట్ర హైకోర్టు సంచలనం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్ 1 నియామక పత్రాలు ఇవ్వొద్దని స్పష్టం చేసింది. అయితే, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్స్ వేరిఫికేషన్ కొనసాగించవచ్చునని హైకోర్టు తెలిపింది. దీంతో గ్రూప్ 1 పోస్టుల భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యం అయ్యేలా కనిపిస్తోంది.



## పేదలకు సర్కార్ తీపి కబురు..



తెలంగాణ ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, అప్పీళ్లు, భూ రికార్డుల సవరణల కోసం తొలుత తెలంగాణలోని నాలుగు మండలాల్లో భూ భారతిని ప్రారంబించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపురం, నారాయణపేట జిల్లా మద్దూరు మండలాల్లో భూముల క్రయవిక్రయాలు, ఇతర భూ సంబంధిత సేవలు భూ భారతి పోర్టల్ ద్వారా నిర్వహించనున్నారు.భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసిన ఈ 4 మండలాల్లో నేటి నుంచి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయి. అక్కడ రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులు దరఖాస్తులు స్వీకరించి, వాటిని పోర్టల్ ద్వారా పరిష్కరిస్తారు. ఈ సదస్సులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొంగులేటి.. భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ కాబోతోందని అన్నారు. గతంలో ధరణిలో డబ్బులు కట్టాల్సి వచ్చేదని.. భూ భారతిలో రూపాయి కూడా చెల్లించకుండానే అప్లికేషన్లు చేసుకోవచ్చునని చెప్పారు.అదే సమయంలో తెలంగాణలోని పేదలకు ఆయన తీపి కబురు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను కొల్లగొట్టిందని ఆరోపించిన పొంగులేటి.. ఆడిట్ చేసి ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ధరణిని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలను దొచేసిందన్నారు. ధరణిలో తప్పులు ఉన్నాయంటూ బీఆర్ఎస్ నేతలే తన వద్దకు వచ్చారని వెల్లడించారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆక్రమణ గురైన భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అనంతరం వాటిని రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## గద్దర్ అవార్డ్స్..

### 15 మందితో జ్యూరీ నియామకం..

తెలుగు చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'గద్దర్' అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్మన్‌గా సీనియర్ నటి జయసుధను ఎంపిక చేశారు. మొత్తం 15 మందితో సభ్యులతో జ్యూరీని ఏర్పాటు చేసారు. సభ్యుల వివరాలను ప్రభుత్వం వెల్లడించింది. గద్దర్ అవార్డుల కోసం ఏర్పాటైన జ్యూరీలో నటి జీవిత రాజశేఖర్ సభ్యురాలిగా ఉన్నారు. దర్శకులు దశరథ్, వీఎన్ ఆదిత్య, నందిని రెడ్డి, ఎల్. శ్రీనాథ్, శివ నాగేశ్వరరావు, ఉమా మహేశ్వర రావులకు చోటు కల్పించారు. అలానే లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్, నిర్మాత ఏడిద రాజా, ఎగ్జిబిటర్ విజయ్ కుమార్ రావు, ఫిలిం అనలిస్ట్ గౌతమ్, జర్నలిస్టులు వెంకట రమణ, లక్ష్మీ నారాయణ సభ్యులుగా ఉన్నారు. ఎఫ్‌డీసీ ఎండీ ఈ జ్యూరీకి కన్వీనర్ గా, జయసుధ ఛైర్మన్ గా వ్యవహరిస్తారు.



# తొలిరోజే బిగ్ డీల్

అన్నారు.

తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు.

తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్ట్స్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# భారీగా పెరగనున్న మద్యం ధరలు.

నుంచి రూ.30 వరకు ధర పెరిగింది. గతంతో పోలిస్తే ముడి సరుకుల ధరలు పెరగడంతో% రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత బీర్ల ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. లిక్కర్ సప్లై చేసే కంపెనీల నుంచి విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలపై రీసెర్చ్ చేసిన కమిటీ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

# దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్నావా మోడీ?

## నీ అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నారు

నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ డి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ.. ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ , రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు. వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో, ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని. ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపింది, అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని –సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదు. నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు – నేషనల్ హెరాల్డ్, నవజీవన్ మరియు క్వామి ఆవాజ్. నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు? బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది? ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది? దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈ డి చర్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా మరియు ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం, ఈ డి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోంది. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అన్నారు.




# అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి , జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. అందుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రాబోయే వర్షాకాలంలోపు నాలల విస్తరణ పనులను జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని,నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని అన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు




తలెత్తుతాయని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్ ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృదిని చేపట్టాలని సూచించారు. గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని , అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికెడి ప్రసాద్, ఈఈ ఇంద్ర బాయి ,డీఈలు దుర్గ ప్రసాద్, విశాలాక్షి, శ్రీదేవి, ఏఈ లు జగదీష్, ప్రశాంత్, రషీద్, ప్రతాప్, సంతోష్ , సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరరావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకై ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ...విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉ



పాధ్యాయుని-ఉపాధ్యాయులు దేవదాస్, ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

# టీయుడబ్ల్యూజే పక్షాన వినతి పత్రం అందజేత....

నమస్తే హైదరాబాద్ : జర్నలిస్టుల సమస్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఎం హనుమంతరావు కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన వినతి పత్రాలు అందజేయడం జరిగింది. వెంటనే స్పందించి వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలలో అవకాశం కల్పిస్తామని, జిల్లాలోని ఇళ్లస్థలాల పట్టాలు వున్న జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు పై హామీ ఇచ్చారు. బీబీనగర్ ఎయిమ్స్ లో జర్నలిస్టుల వెల్నెస్ సెంటర్ ఏర్పాటు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు ఓపి సేవలలో ప్రాధాన్యత ఇవ్వాలని ఎయిమ్స్ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు..కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం, సీనియర్ జర్నలిస్టులు,యూనియన్ నాయకులు జీవి శ్రీనివాస్, కె సోమయ్య, జి హరిబాబు, కె మల్లేశం,పి ఆనంద్, పాశం నవీన్, ఎం డి జమాల్, మహేష్, ఉదయ్ రెడ్డి, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తీ చలో ముఖ్య ఉద్దేశం- రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి శ్రీనివాస్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, బంజారా బస్తి, రాజీవ్ నగర్ కాలనీలలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, డివిజన్ ఇంచార్జిలు నరసింహ చారి,అజిత్ సేనాపతి, ఆంజనేయులు సాగర్, అరవింద్, పద్మ గార్లతో గావ్ చలో -బస్తి చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అంజయ్య నగర్ లో ఉన్నటువంటి స్మశాన వాటికను సందర్శించి ఈ స్మశాన వాటిక ఎందుకు అభివృద్ధికి నోచుకుంట లేదో స్థానిక అధికారులను, ప్రజా ప్రతినిధులే సమాధానం చెప్పాలని కోరారు.చెత్తాచెదారం, డ్రైనేజీ దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ వెంటనే స్థానిక జోనల్ కమిషనర్ గారు తగు చర్య తీసుకోవాలని కోరారు, అనంతరం కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటిపై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని దేవాలయాల శుద్ధి, అంగన్వాడి సెంటర్ల సందర్శించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు అనునిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన విధివిధానాలను ,కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ స్థానిక సమస్యలపై అనునిత్యం పోరాటం కొనసాగిస్తావని ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్ రెడ్డి, రవి నాయక్ మన్యంకొండ సాగర్, జేందర్,సంతోష్,అశోక్,చందు,ఆత్మారాం, ఓం ప్రకాష్, బన్సీలాల్, కిషన్ జి ,రేఖ , సరోజా రెడ్డి, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయండి.



కాజీపేట్ ఏప్రిల్ 17 నమస్తే హైదరాబాద్

కాజీపేటలోని డిజిటల్ కాలనీ కూడలిలో 47, 62, 63వ డివిజన్లకు చెందిన ముఖ్యమైన నాయకులు, స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులునార్లగిరి రమేష్, చుంచు కృష్ణ పాలడుగుల శివతో కలిసి డీజిల్ కాలనీ కూడలిలో పార్టీ జెండాను ఎగురవేశారు. తరువాత, డీజిల్ కాలనీ కూడలి నుండి మంగళ హారతులు మరియు సుమారు 500 మందితో ప్రచార రథంతో పెద్ద సంఖ్యలో మహిళలు పాదయాత్రగా బయలుదేరి బాపూజీ నగర్ కూడలి నుండి జూబ్లీ మార్కెట్, కాజీపేట కూడలి వరకు ర్యాలీగా బయలుదేరారు. వారు జై కేసీఆర్, జై కేటీఆర్, జై దాస్యం నినాదాలు చేశారు. ఆ తర్వాత ఈ నెల 27న ఎల్కతుర్తి క్రాస్ రోడ్ వద్ద జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలో మహాసభ పెద్ద సంఖ్యలో పాల్గొని మహా బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షులు దువ్వా కనకరాజ్, బేదరకోట రంజిత్ కుమార్, పాలడుగుల శివకుమార్, మాజీ కార్పొరేటర్ తండమల్ల రేవతి వేణు మహ్మద్ సోని, సిరిమల్లె దశరథం మర్యాల కృష్ణ, కొండ్ర శంకర్ అప్సల్ బరిగెల వినయ్ దువ్వ నరేష్, మైలారం శంకర్, బండి రామచంద్ర పరిడాల శేఖర్, మహిళా నాయకురాలు బండి రామచంద్ర పరిడాల శేఖర్ మంద శ్రీనివాస్ బొల్లె సుకుమార్ ఈ కార్యక్రమంలో పూర్ణిమ పప్పుల గోవర్ధన్ పోతుల సాంబయ్య విజయ్ కుమార్ మళ్ల బసవ యాదగిరి, బారాబరి శ్రీకాంత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం

## కాజీపేట చౌరస్తా నుండి డిజిల్ కాలనీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది





కాజిపేట్ ఏప్రిల్ 17 నమస్తే హైదరాబాద్

కాజీపేట చౌరస్తాలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ర్యాలీని ప్రారంభించిన షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉ పాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య ,జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ ర్యాలీ అనంతరం డిజిల్ కాలనీ చౌరస్తానందు జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది..

ఈ సమావేశానికి అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య అధ్యక్షతన జరిగినది.

తొలుత కార్యదర్శి రామగిరి శ్రీనివాసు స్వాగతం పలుకగా చిన్న పెల్లి కొమురయ్య జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ దళిత జాతికి రెండు కళ్ళ లాంటివారు అని. ఒకరు రాజ్యాంగాన్ని రచించిన రైటర్ అంబేద్కర్ అయితే, మరొకరు రాజ్యాంగాన్ని అమలు చేయుటలో ఫైటర్ గా పార్లమెంటులో పోరాడిన వ్యక్తి జగజీవన్ రామ్ అని కొనియాడినారు..

వీరిద్దరిని బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ఈ బీసీ వర్గాలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు వీరి జయంతి వర్ధంతి కార్యక్రమాలను భావితరాలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేయాలని అన్నారు..

ఇతరులకు ఆదర్శవంతంగా ఉండే విధంగా ముందుకు నడిపించాలని తెలియజేసినారు...

అనంతరము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో సర్వీసు చేసి రిటైర్ అయిన మాదిగ ఉద్యోగులను అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించినారు..

సన్మానం పొందిన వారిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ మారపాక కట్ట స్వామి, కొంకటి వీరబాబు ,సందెల వెంకటస్వామి ,నదునూరి బలరాం, బొడ్డు దేవయ్య, నదునూరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, మల్లేష్ నాగేష్ ,రత్నం, రేణుగుంట్ల రమేష్ బట్టు సమ్మయ్య,

బిర్రు ఏకాంబరం ,మల్లయ్య టీచర్, తదితర 50 మందిని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించినారు..

ఈ సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన" దళిత రత్న "అవార్డు గ్రహీతలు మన ఖాజీపేట పట్టణానికి చెందిన దళిత ముద్దుబిడ్డ విలేకరి కటుకూరి కిషోర్ దళిత రత్న అవార్డు గ్రహీత, మరియు ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి రేణిగుంట్ల ఉమా మహేష్ కు దళిత రత్న అవార్డు ,హనుమకొండ నివాసి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి దళిత రత్న అవార్డు రావడము వీరి ముగ్గురిని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేత జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ ... షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి

కాంటెస్టెడ్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ దళిత ముద్దుబిడ్డ సందెల విజయ్ కుమార్, అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు మేకల మల్లికార్జున్, మేకల హరికృష్ణ, కొండ్ర తిరుపతి, నదునూరి ప్రసాద్ ,గాదే సామేలు, గాజుల విజయ్ ,రాజారపు క్రాంతి కుమార్ ,బట్టు సమోధర్, పొలిమేర గోపి, బట్టు శ్యామ్, నందిపాక శంకర్, నాథరి శ్రీనివాస్, కందుకూరి రాజు, నాతరి రాజన్న,

నద్దునూరి నాగేష్ ,నదునూరి రాజా లక్ష్మణ్ ,నదునూరి దుర్గాప్రసాద్, తాళ్లపల్లి థామస్ ,రేణిగుంట్ల రాజకుమార్ , మునిగాళ్ళ దాస్ తదితరులు హాజరై అంబేద్కర్ జగ్జీవన్ రామ్ లకునివాళులర్పించినారు..

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ ప్రారంభం

## నాగారం మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి



నాగారం 'నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 17) మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో గురువారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణి ప్రారంభించడం జరిగిందని నాగారం మండల పశువైద్యాధికారి డా.బత్తుల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు నెలలు పైబడిన దూడలకు , చూడి పశువులకు ,పాలిచ్చే పశువులకు ,తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 40 గేదెలకి, 20 తెల్ల పశువులకి గాలికుంటు వ్యాధి రాకుండా నివారణ టీకాలను వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమము ఈనెల 17వ తారీఖు నుండి వచ్చే మే నెల 14వ తారీఖు వరకు నాగారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గల పాడి పశువులకు, తెల్ల పశువులకు మరియు దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందని అన్నారు. కావున రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కాశీం వెంకటేశ్వర్లు, నక్క కృష్ణ ,సుల్తాన్ నరసయ్య ,రూబెన్ లు మరియు పశువైద్య సిబ్బంది ఫణిగిరి వెటర్నరీ డాక్టర్ పి.మౌనిక ప్రియదర్శిని, పసునూరు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వై నాగరాజు లు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు

నాగారం, నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 17 ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 పై సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తారీకు శనివారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సును మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుందని తహసిల్దార్ బ్రహ్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు నాయకులు ప్రజలు ప్రజాప్రతినిధులు మేధావులు రైతులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం - పానుగంటి నరసింహారెడ్డి

- భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం

నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 17 ) ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం అని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నాగారం మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగారం, నాగారం బంగ్లా గ్రామాలలో ఏఐసీసీ పిలుపు మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో నాగారం, నాగారం బంగ్లా గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మార్చాలని కుట్రలో భాగంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా పలికిన మాటలను నిరసిస్తూ భారత రాజ్యాంగానికి పొంచి ఉన్న ముప్పును గ్రహించి దేశ ప్రజలకు వివరించి మేలుకొల్పడం ద్వారా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతుందని తెలిపారు. అందులో భాగంగా భారత రాజ్యాంగాన్ని రక్షించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ (బాపు) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్( భీమ్) భారత రాజ్యాంగం (సంవిధాన్ ) ఆదర్శాలను దేశ ప్రజలకు మరొకసారి తెలియచేస్తూ ఈ నినాధాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజలలోకి తీసుకు వెళుతుందని అన్నారు.

భారత దేశంలో ఉన్నటువంటి భూమిని పంటలను సాధ్యమైనంత దోచుకుపోతున్న సమయంలో ఆనాడు ఉన్నటువంటి భూస్వామ్య వ్యవస్థ లో భాగంగా ఎవరికి మాట్లాడే హక్కు లేదు స్వేచ్ఛ లేదు తినడానికి తిండి లేదు ఆకలి అవమానంతో ప్రజలంతా నిరాశ్రయులై




దీనావస్థలో బ్రతుకుతున్న సమయంలో భారత జాతీయోద్యమ నాయకులు అనేకమంది కొట్లాడుతున్న సమయంలో అహింస మార్గంలో,సత్యాగ్రహ పద్ధతిలో పోరాటం చేసి ప్రజల మద్దతుతోనే స్వతంత్రాన్ని మహాత్మా గాంధీ నాయకత్వంలో సాధించుకున్నాము అందుకే గాంధీని బాపు అని అంటున్నాము అందుకు నిదర్శనంగా జై బాపు అని అన్నారు. తెల్లోళ్ల నుండి సాధించుకున్న స్వతంత్ర భారతదేశాన్ని ఎలా పరిపాలించుకోవాలని హక్కులు ఎలా ఉండాలి ఎట్లా ముందుకు పోవాలి ప్రజలందరూ తన సొంత కాళ్ల మీద నిలబడి స్వేచ్ఛగా జీవించే విధంగా ప్రజలందరూ ఈ దేశ మౌలిక సదుపాయాలు అనేక రకాలుగా ఉన్నటువంటి వనరులను అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనే చర్చ జరిగినపుడు రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షునిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఎన్నుకోవడం ద్వారా ఆయన మనల్ని ఎవరు పరిపాలించాలి ఎట్లా పరిపాలించాలి సర్పంచ్ ఎంపీటీసీ ఎమ్మెల్యే ఎంపీలను ఎలా ఎన్నుకోవాలి మండలాలు జిల్లాలు రాష్ట్రాలు దేశాన్ని ఎట్లా పొరపాలించాలి పరిపాలనలో భాగంగా ఈ దేశాన్ని ఎట్లా అభివృద్ధి చేసుకోవాలి ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని కులాల, వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తూ ప్రజలు తలెత్తుకొని జీవించే విధంగా శాంతి సౌభ్రాతృత్వాన్ని కాపాడే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులలో భారత రాజ్యాంగాన్ని రచించి అందులో ఓటు హక్కును కల్పించి మాట్లాడే హక్కును స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించి పని గంటలను తగ్గించి ఆనాడు స్త్రీల పట్ల ఉన్న వివక్షతను తొలగించి స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించాడని అన్నారు.ఈరోజు మనం స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నాం స్వేచ్ఛగా బ్రతకగలుగుతున్నాం స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నాం ప్రశ్నించగలుగుతున్నాం అని అంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. ఈరోజు భారతదేశ వ్యవస్థ మొత్తం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ఆధారపడి ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తున్నది. అంతటి మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం లేదా ఆయన ఆలోచనలను వ్యతిరేకించడం అంటే దేశంలోని తొంబై శాతం ప్రజల హక్కులను ఉల్లంఘించడం గానే భావించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి ఒకప్పుడు ఉన్నటువంటి మనువాధాన్ని మళ్లీ తీసుకురావడం వల్ల ప్రజలను అనగారిన స్థితిలోకి నెట్టి వేయడం బానిసత్వంలోకి నెట్టి వేయడం మళ్ళీ రజాకారుల పాలన తీసుకొచ్చే విధంగా నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని దాన్ని తిప్పికొట్టేందుకే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని జై భీమ్ నినాదం తీసుకున్నామని తెలియజేశారు. ఇంత గొప్పగా రచించుకున్న మన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడానికి (రాజ్యాంగం) సంవిధాన్ నినాదం కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు తీసుకువెళుతుందని తెలియజేశారు. ఏక మతం ఏక కులం అందరు సమానులమే అంటూనే స్వేచ్ఛ లేకుండా చేయాలని, కొత్త రాజ్యాంగం తీసుకురావాలని మత ఛాందసవాదులు,మనువాదులు కుల, మత అంతరాలు ఉండాలని వెనుకటి రోజులని తీసుకురావాలని చూస్తున్నా విషయాన్ని గమనించి రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రజలంతా అనచివేయబడతారని హక్కులను కోల్పోతారనే విషయాన్ని గ్రహించి ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసి వివరించి రాజ్యాంగాన్ని రక్షించడంలో భాగంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి



విస్తృతంగా తీసుకుపోతుందని తెలియజేశారు. నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చడానికి మనువాదాన్ని ముందుకు తీసుకుపోవడానికి మతతత్వ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని అందుకొరకే ఈ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని, గత 11 రోజులుగా ఈ కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు మండల నాయకులకు పిఎసిఎస్ చైర్మన్ లకు డైరెక్టర్లకు మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఐఎన్టీయూసీ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు గ్రామ శాఖ అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ అరవై కోట్లతో అప్పుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పిందని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో భాగంగా రైతులకు పేదలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని అందులో భాగంగా రేషన్ కార్డు పై సన్నబియ్యాన్ని అందిస్తుందని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని, భూభారతి కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జాజుల వీరయ్య, కడారి రజనీకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అలకుంట్ల బాలకృష్ణ, పిఎసిఎస్ వైస్ ఇంద్రసేనారెడ్డి, తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్లు జంపాల రవి, కందే అంజయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కొండ మల్లేష్, సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి కన్నెబోయిన వెంకట బిక్షం, కడారి సోమయ్య,చిప్పలపల్లి విక్రమ్,కడియం పరమేష్, నాగారం మాజీ గ్రామ సర్పంచి కన్నెబోయిన రామ్మూర్తి యాదవ్, మహిళ నాయకురాలు కడారి సుజాత, సావిత్ర, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, నాగారం బంగ్లా గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి మల్సూర్, ఉపేందర్, మధు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, కొమ్ము నరేష్, దేవరకొండ కిరణ్, ప్రధాన కార్యదర్శి జక్కలి నరేష్, సెక్రెటరీ కన్నెబోయిన లింగమల్లు, ఆకారపు కృష్ణ, నాగారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన మధు, నాగారం బంగ్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడ్డేటి సురేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి భైరబోయిన మహేష్, దున్నపోతుల చంద్రశేఖర్, శివ, శ్రీకాంత్, యాదగిరి, కొమ్ము ఏక స్వామి,కన్నెబోయిన శేఖర్, చిప్పలపల్లి అంజయ్య పరశురాములు గద్దల సైదులు, అనంతుల వెంకటయ్య, జటంగి వీరయ్య , చిప్పలపల్లి సోమయ్య,ఆకారపు శ్రీను, గ్రామస్తులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ ఏప్రిల్ 17 నమస్తే హైదరాబాద్ హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ... ఓరుగల్లు కు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.

యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

వరంగల్ ఏప్రిల్ 17 నమస్తే హైదరాబాద్

వరంగల్ ఎనమాముల మార్కెట్ లో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ

మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు.

ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.





ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, మార్కెటింగ్ జె.డి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, పాల్గొన్నారు

# పెండింగ్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలను తక్షణమే చెల్లించాలి

## ఎంపీడీవో లక్ష్మీప్రసన్నకు వినతి అందజేస్తున్న మండల ఫీల్డ్ అసిస్టెంట్లు



వేలేరు ఏప్రిల్ 17 నమస్తే హైదరాబాద్
వేలేరు మండల కేంద్రంలోనీ వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలి అని బుధవారం రోజున మండల ఎంపీడీవో లక్ష్మి ప్రసన్నకు వినతి పత్రం అందజేసిన మండల ఫీల్డ్ అసిస్టెంట్లు , మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ఎఫ్ టీ ఈ లుగా కన్వర్ట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు
గత 2006 సం౹౹ నుండి 20 సం?లుగా గ్రామ పంచాయతి పరిధిలో పంచాయతీ కార్యదర్శికి అసిస్టెంట్లుగా నియామకమైన ఫీల్డ్ అసిస్టెంట్లను గ్రామాలలోని ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులనే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు
గత 20 సం౹౹రాలుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 2023 ఎన్నికల మెనిపెస్టోలో మా ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపచేస్తూ, వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ప్రభుత్వం . ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ మా న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని మండల ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న కు వినతి పత్రం అందజేశారు.
కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల మల్లన్న, ఉపాధ్యక్షుడు కొయ్య స్వామి , ప్రధాన కార్యదర్శి మిట్ట రాజు ,రజనీకాంత్ , సుప్రజ పరమేశ్వర్ సంపత్ బిక్షపతి సతీష్ సాంబరాజు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారికి రెండు రోజులు జైలు శిక్ష

ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పిఎస్ పరిధిలోని డ్రంక్ అండ్ టెస్టులో మద్యం సేవించి దొరికినటువంటి రామంచ చందు తండ్రి చంద్రమౌళి, జనగాని శ్రీధర్ అను హసన్పర్తి చెందిన వ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా వీరికి రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ప్రతిరోజు ధర్మసాగర్ పిఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నందువలన ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని ఒకవేళ నడిపినట్లయితే జైలు శిక్షలు పడతాయి ధర్మసాగర్ స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఈ నెల 21న మెగా జాబ్ మేళా

## జాబ్ మేళాను యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్




నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి, దేవరుప్పుల) : నియోజకవర్గంలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉషా దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ సోమవారం 21 తేదిన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల బృందవన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 100 పైగా వివిధ కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంతో మంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఉపాధి కల్పించడం కొరకు వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు వారి ప్రతిభకు పదును పెడితే ఉద్యోగాలు అవే వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి ఆయా కంపెనీలు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులని తెలిపారు.
మరిన్ని వివరాలకు 8978710201 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు.

# నియోజకవర్గ అభివృద్దే నా ఏకైక లక్ష్యం.. ఎమ్మెల్యే కడియం



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): ధర్మసాగర్ రైతులు పండించే చిట్ట చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గురువారం పీ.ఏ.సీ.ఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్నరైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని తెలిపారు. మొరిగే కుక్కలు ఎప్పటికీ మొరుగుతూనే ఉంటాయని వాటి నోర్లు మూయించే సమయం దగ్గర్లోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వలన వెనుకబడిన వర్గాలకు సమన్యాయం దక్కుతుంది

## ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల పోరాటం ఫలించింది

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఎస్సీల్లో అన్ని వర్గాలకు సమన్యాయం

## భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుంది

## తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందె అంజయ్య



నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 17 ) ఎస్సీ వర్గీకరణ వలన వెనుకబడిన వర్గాలకు సమన్యాయం దక్కుతుందని తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందె అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం సాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన మాట ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని మాట ఇచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం జస్టిస్ షమీమ్ అక్తర్ ద్వారా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి అరవై రోజుల్లో కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్సీ ఏ బి సి మూడు వర్గాలుగా విభజించి ఎస్సీ లో ఉన్న అన్ని ఉపకులాలకు సమన్యాయం చేసిందని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. గత ప్రభుత్వం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అని చెప్పి అధికారం చేజిక్కించుకొని దళితులను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ జీవో విడుదల చేయడం ద్వారా దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి చెందుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలు సబ్బండ జాతుల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన వేసిన క్యాబినెట్ సబ్ కమిటీకి అందులో భాగస్వామి ఆయన తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మందుల సామేల్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు పై సన్న బియ్యం ఇవ్వడం ద్వారా పేదవాళ్ల కడుపు నింపి ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందని అన్నారు.రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు.

# గుండ్లగూడెంలో జై బాపు,జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమం...

నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు మండలు, గుండ్లగూడెం గ్రామంలో జై బాపు,జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రజు వెంకటేశ్వరరాజు వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బిజెపి విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకు కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, గుండ్ల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్, యూత్ అధ్యక్షులు చెక్కిల ప్రశాంత్, సీనియర్ నాయకులు మైదం మల్లేష్, మల్లారెడ్డి,బైరాపాక ఇసాక్, ఎలియా, ఆదాము,బిక్షపతి, సుభాష్, శ్రీకాంత్, శివ, రంజిత్, ప్రవీణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి గొప్ప రెవెన్యూ వ్యవస్థ ఎమ్మెల్యే మందుల సామేలు



సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):తిరుమలగిరి మండల కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశంలో భూభారతి గొప్ప రెవిన్యూ వ్యవస్థ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పై అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో చర్చించి నియోజకవర్గం లోని 9 మండలాల్లో 9 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు గా సెలక్ట్ చేశామని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు తుంగతుర్తి ఎస్సి నియోజకవర్గం కానుక అదనంగా 1000 ఇండ్లు ఇవ్వాలని మంత్రి పొంగులేటిని అదనంగా ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. భూభారతిలో ఉన్న సెక్షన్ లు చదివి వినిపించారు. భూ సమస్యలు ఏమి ఉన్న తహసీల్దార్, ఆర్డివో, కలెక్టర్ ల ద్వారా పరిష్కరించబడుతాయని తెలియజేసినతుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి

**రైతులను నట్టేట ముంచిన నూజివీడు సీడ్స్**

**నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

నమస్తే హైదరాబాద్ :

నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు.

అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు.

అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు..

ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు గారికి, ఎస్పీ గారికి విజ్ఞప్తి చేశారు.

మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు.

వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.



# అదితి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం

**జీతాలు ఇవ్వడం లేదని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు....**

నమస్తే హైదరాబాద్ :

ప్రజ్ఞాపూర్ లోని అదితి ఆసుపత్రి యాజమాన్యం గత 5 మాసాల జీతాలు ఇవ్వకపోవడంతో అందులో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది గురువారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .ఈ సందర్భంగా అతిథి ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ నగేష్ గౌడ్ గత సంవత్సరాల క్రితం ప్రజ్ఞాపూర్ లో అతిథి ఆసుపత్రి ఏర్పాటు చేసి ఆసుపత్రి నిర్వహణకు అయిదుగురు వైద్యులు, 30 మంది సిబ్బందిని నియమించారు. కాగా గత ఐదు మాసాల నుండి తమకు జీతాలు ఇవ్వకపోవడంతో గజ్వేల్ పోలీస్ స్టేషన్ చేరుకుని అడిషనల్ సిఐ ముత్యం రాజుకు ఫిర్యాదు చేసి తమ జీతాలు ఇప్పించాలని కోరారు. విషయం తెలుసుకున్న సిఐటియు




జిల్లా అధ్యక్షుడు సందెబోయిన ఎల్లయ్య వారికి మద్దతు తెలుపుతూ యాజమాన్యంతో మాట్లాడి ప్రతినెలా జీతాలు ఇప్పించే విధంగా అతిధి ఆసుపత్రి యాజమాన్యాన్ని ఒప్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యుగేందర్ ,సంతోష్ ,హరిశంకర్ ,రాజు, జమీర్ తోపాటు ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



నమస్తే హైదరాబాద్ : నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడానికి నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారాని..త్యాగాల గాంధీ కుటుంబంనికి చెందిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కి దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక,రాహుల్ గాంధీ ప్రభంజనాన్ని తట్టుకోలేక, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పార్లమెంట్లో పోరాటం చేస్తుంటే,అక్రమంగా ఈడి, దాడులు,కేసులు పెట్టడం త్యాగాల కుటుంబన్నీ రోడ్డు పాలు చేయడం బాధాకరమన్నారు.మోడీ మతోన్మాద శక్తుల తోటి ప్రజాస్వామ్యాన్ని కూలి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని, అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు, రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి చలివేంద్రం లో మజ్జిగ పంపిణీ

నమస్తే హైదరాబాద్ : భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శత జయంతి (100వ పుట్టు పండుగ) ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవా సంస్థలు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. భువనగిరి లోని వీరభద్ర షాపింగ్ మాల్ యాజమాన్యం రాచమల్ల వినోద్ కుమార్ సహకారంతో 25 కేజీల మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి బందువులు సోమ కృష్ణమూర్తి , పెంట బాలరాజు , సిహెచ్ రాజు , గోపరాజు వెంకటేష్ , సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, సాయి బంధువులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య



నమస్తే హైదరాబాద్ :యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంసి చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోసం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు నిరంతరం రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరను అందిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి , డైరెక్టర్ ఏలేందర్ రెడ్డి, కొడే మహేందర్, శిఖ ఉపేందర్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పశువులకు గలీకుంటూ టీకాలు వేయించాలి

నమస్తే హైదరాబాద్ : ప్రతి ఒక్కరు పశువులకు గలీకుంటూ టీకాలు వేయించాలని పశువైద్యధికారి మానస రెడ్డి అన్నారు, గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి మే 14 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా పశువులకు గాలి, గుంటూరు టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు, మొత్తం నాలుగు నాలుగు బ్రంధాలు గా ఏర్పడి మండలంలో ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుంది అని అన్నారు,ఈరోజు చిన్న శంకర్ పల్లి లో పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎం ఎల్ ఎ శేఖర్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఎస్ ఆర్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేత పుప్పాల తేజ శ్రీకాంత్ గార్ల పుత్రికలు చిరంజీవులు ద్వితా శ్రీ నిషికా శ్రీ మొదటి జన్మదిన వేడుకలకు ఘనంగా జరిగాయి.

ఈ వేడుకల్లో గురువారం రోజున భువనగిరిమాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం అధ్యక్షులు జనగాం పాండు భువనగిరి పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ జిల్లా యువ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కందుకూరులో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :**
మండలం పెద్దకొందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ హాజరై గ్రామంలో ర్యాలీ నిర్వహించి రాజ్యాంగం గురించి అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ పార్టీలోనే వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా ముందుకు కొనసాగుతుందని అన్నారు బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరిచేలా పార్లమెంటులో వ్యవహరిస్తుందని విమర్శించారు బిజెపిని ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని ఆ పార్టీకి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ




సర్పంచ్ బీర్లశంకర్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, సీసా మనోహర్ గౌడ్ గుజ్జ బలరాం సత్యనారాయణ నాగేంద్ర స్వామి ఐలయ్య బాల నరసయ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల దత్తాయపల్లి, వెంకటాపురం, మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పట్టు నాయక్, ఏవో ఉమాశ్రీ, ఏపిఎం యాదగిరి, ఏఈవోలు జెస్సి, పృథ్వీరాజ్, సీసీ పరశురాములు, సెంటర్ ఇన్చార్జ్ లు సరిత, స్వాతి ,శ్రీలత, గ్రామాల రైతులు, గ్రామ సంఘ బంధం అధ్యక్షులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి..

**-మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వం స్పందించాలి!**

**-లేకుంటే ఆందోళనలు ఉదృతం చేస్తాం!**

**-ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులు రోడ్డు ఎక్కడం సిగ్గుచేటు!**

**-ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులపై రాజకీయమా?**

**-ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్!**

**-జర్నలిస్టుల నిరాహార దీక్షకు ప్రజా సంఘాల మద్దతు!**



**నమస్తే హైదరాబాద్ :**
వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.గురువారం వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ సెంటర్ లో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయనతో పాటు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దేశాయిపేటలో తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిందని వాటిని పంపిణీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రోడ్డు ఎక్కడం సిగ్గుచేటని విమర్శిస్తూ ప్రభుత్వం దిగివచ్చి వెంటనే జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని,ఈ విషయంలో మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని లేకపోతే వారి తరఫున ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కేడల ప్రసాద్,తెలంగాణ కొమురయ్య,ఐతం నగేష్, పెరుమాండ్ల లక్ష్మణ్,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ....

**జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ మండల విద్యాధికారి కె రఘురాంరెడ్డి**



**నమస్తే హైదరాబాద్ :**
మోటకొండూరు మండలం చందేపల్లి ఉన్నత పాఠశాలలో కి నూతనంగా తీసుకువచ్చిన అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ మండల విద్యాధికారి కె.రఘురాంరెడ్డి మరియు చాడ కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. బాలగంగాధర్ రెడ్డి కలిసి ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలోనీ మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థులతో వారి యొక్క సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. కాసేపు విద్యార్థులతో కలసి సరదాగా ఆడుకుని పాఠశాలలోని మౌలిక వసతుల అభివృద్ధి కొరకు గ్రామ పెద్దల సహకారం అవసరమని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి రమేష్ ఉపాధ్యాయురాలు ఎస్ ప్రమీల రాణి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఎస్ ఆర్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేత పుప్పాల తేజ శ్రీకాంత్ గార్ల పుత్రికలు చిరంజీవులు ద్వితా శ్రీ నిషికా శ్రీ మొదటి జన్మదిన వేడుకలకు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో గురువారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నారులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ, ఆలేరు నియోజకవర్గ వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి చేయూత మాజీ సర్పంచ్

## -మాజీ సర్పంచ్ వర్త్య రాములు నాయక్

**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పడమటి తండా.. గ్రామంలో నేడు అనగా 17– ఏప్రిల్ 2025 గురువారం రోజున పడమటి తండా కి చెందిన... కేతవత్ బాల్య నాయక్ 63 సంవత్సరాలు... తండ్రి లచ్చ నాయక్, స్వర్గస్తులయ్యారు... కుటుంబానికి అండగా... ఉమ్మడి పెద్దపులినాగారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వర్తే రాములు నాయక్, పదివేల రూపాయల నగదును. కేతవత్ బాల్య నాయక్ కుటుంబానికి అందజేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో... తండవాసులు పెద్దలు పాల్గొన్నారు



# సినిమా



## సైలెంట్ గా మీ బరువు పెంచే ఫుడ్స్ ఇవే..! వెంటనే జాగ్రత్తపడండి



వైట్ బ్రెడ్ అనేది చాలా మందికి అల్పాహారం రూపంలో ఇష్టమైన ఆహారం. అయితే ఇది పూర్తిగా మైదాతో తయారవుతుంది. ఇందులో ఉన్న రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. దీని వల్ల ఆకలి త్వరగా వేయటం, మళ్లీ తినే తత్వం పెరగడం జరుగుతుంది. ఇలా పదే పదే తినడం వల్ల శరీర బరువు మెల్లిగా పెరుగుతుంది. పాలు లేదా జామ్‌తో కలిపి తినడం వల్ల ఇంకా ఎక్కువ చక్కెర శరీరంలోకి చేరుతుంది.ఇక పాస్తా విషయానికి వస్తే ఇది కూడా మైదా, ఆలివ్ ఆయిల్, చీజ్ వంటి పదార్థాలతో తయారవుతుంది. ఇవన్నీ అధిక కార్బోహైడ్రేట్లు, కొవ్వుతో కూడి ఉంటాయి. పాస్తా ఎక్కువగా తినడం వల్ల శరీరానికి అధిక శాతం కేలరీలు చేరుతాయి. దీంతో పాటు ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు. దీని ఫలితంగా ఫ్యాట్ పెరిగి బరువు పెరగడానికి దోహదపడుతుంది.

బేకరీ ఫుడ్స్ అంటే కేకులు, పేస్ట్రీలు, పఫ్‌లు, బన్లు మొదలైనవి. ఇవి చూడడానికి ఆకర్షణీయంగా ఉంటాయి, తినడానికి రుచిగా కూడా ఉంటాయి. కానీ వీటిలో చక్కెర, మైదా, ఘీ, బటర్ వంటి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తాత్కాలికంగా శక్తిని ఇచ్చినా మలబద్ధకాన్ని పెంచి కొవ్వును నిల్వ చేసే విధంగా పని చేస్తాయి. దీని వల్ల శరీర బరువు పెరగడం జరుగుతుంది.రెడ్ మీట్ అంటే మటన్, బీఫ్, పోర్క్ వంటి మాంసాలు. ఇవి ప్రోటీన్లు ఉన్నా ఇందులో ఉన్న సాచ్యురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉంటుంది. రెగ్యులర్‌గా ఇవి తినడం వల్ల బరువు పెరగటమే కాకుండా హృదయ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. ఫ్రై చేసి తినడం వల్ల దీనిలోని ఫ్యాట్ శాతం మరింత పెరిగి మెటబాలిజాన్ని మందగించేస్తుంది.

స్వీట్ గా ఉండే కూల్‌డ్రింక్స్ కూడా బరువు పెరగడానికి కీలకమైన కారకం. ఇవి తాగడానికి కూలుగా, స్వీట్ గా ఉన్నా ఇందులో అధికంగా హై ఫ్రుక్టోస్ కార్న్ సిరప్ లేదా చక్కెర వాడుతారు. ఇవి శరీరంలో త్వరగా గ్లూకోజ్‌గా మారి ఫ్యాట్‌గా నిల్వవుతాయి. వేసవిలో తరచూ వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ కాకుండా బరువు పెరగడం జరుగుతుంది.

ప్రాసెస్ చేసిన ఫుడ్.. రెడీ టు ఈట్, ప్యాకెజ్డ్ ఐటమ్స్ కూడా బరువుని పెంచే ప్రమాదం కలిగి ఉంటాయి. ఇవి ఎక్కువగా ప్రిజర్వేటివ్ లు, సోడియం, ఫ్లేవరింగ్ ఏజెంట్స్‌తో తయారవుతాయి. దీని వల్ల మానవ శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవడంతో పాటు.. పొట్ట చుట్టూ ఫ్యాట్ పేరుకుపోతుంది. దీంతో బరువు మెల్లిగా పెరుగుతుంది. ఈ రకమైన ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం ద్వారా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే నూనె తక్కువగా ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు, తక్కువ ప్రాసెసింగ్ ఉన్న పదార్థాలు తీసుకోవడం మంచిది.

## సమంత ఆసక్తికర వ్యాఖ్యలు..

హీరోయిన్ సమంత కొన్నాళ్లుగా సినీరంగంలో సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. అనారోగ్య సమస్యలతో విశ్రాంతి తీసుకున్న సామ్.. ఇప్పుడిప్పుడిప్పుడే సినిమాల్లో నటించేందుకు యాక్టివ్ అయ్యింది. అలాగే ఇప్పుడు ఆమె ఎక్కువగా వెబ్ సిరీస్ పై ఫోకస్ పెట్టింది. వీటితోపాటు సామాజిక సమస్యలపై పనిచేస్తుంది. ఇప్పుడు మహిళల తరుపున మాట్లాడుతున్నారు. తాజాగా తన పాడ్ కాస్ట్ లో మహిళల పీరియడ్స్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇప్పటికీ ఈ విషయం గురించి బహిరంగంగా మాట్లాడాటానికి సిగ్గుపడుతున్నానని ఆమె తన నిరాశను వ్యక్తం చేసింది. ప్రస్తుతం సామ్ చేసిన కామెట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.సమంత మాట్లాడుతూ.. "మహిళలుగా మేము ఇంత దూరం వచ్చాము. అయినప్పటికీ పీరియడ్స్ విషయానికి వస్తే మేము మౌనంగా ఉండిపోతాము. మేము ఈ విషయం గురించి చిన్నగా మాట్లాడుతాము. ఎందుకంటే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పాలంటే మేము అవమానంగా భావిస్తున్నాము. ఈ మనస్తత్వాన్ని అమ్మాయిలుగా మేము మార్చుకోవాలి. ఈ ఋతు చక్రం (%వీవఅర్‌తీఋశ్రీ జఎష్రీవ%) అనేది చాలా శక్తివంతమైనది. ఇది జీవితాన్ని ధృవీకరిస్తుంది. ఇది సిగ్గుపడాల్సిన లేదా తేలికగా తీసుకోవాల్సిన విషయం కాదు.. మన మనస్సులను, శరీరాలను ఋతుచక్రం ఎలా ప్రభావితం చేస్తుందో మనం ప్రతి సంవత్సరం నేర్చుకోవడం కొనసాగించాలి " అంటూ చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే నిర్మాత సామ్ నిర్మించిన శుభం చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇటీవల విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. అలాగే మా ఇంటి బంగారం అనే సినిమాలో నటిస్తుంది సామ్. ప్రస్తుతం రాజ్, డీకే దర్శకత్వం వహిస్తున్న రక్త బ్రహ్మాండ: ది బ్లడీ కింగ్ డమ్ చిత్రంలో నటిస్తుంది సామ్.



## ఆ రెండు యాక్టివా స్కూటర్స్‌పై ఆఫర్ల జాతర..



హెరీండా టూ-వీలర్స్ ఇండియా కొత్త యాక్టివా 110, యాక్టివా 125 మోడళ్ల కొనుగోలుపై 3 సంవత్సరాల ఉచిత సర్వీస్ ప్యాకేజీతో పాటు రూ.5,500 వరకు విలువైన అదనపు ప్రయోజనాలను ప్రకటించింది. హెరీండా యాక్టివా 110, హెరీండా యాక్టివా 125 రెండూ ఇటీవల 2025 మోడల్ ఇయర్ అప్‌డేట్‌తో లాంచ్ చేశారు. ఈ రెండు స్కూటర్లు ప్రస్తుతం ఓబీడీ 2బీ కంప్లైంట్ ఇంజిన్‌తో రానున్నాయి. ఈ రెండు స్కూటర్లు భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లుగా రికార్డు సృష్టిస్తున్నాయి. హెూండా యాక్టివా తాజా ఆఫర్లను ఏప్రిల్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్ పొందాలనుకునే వారు ఈ ప్రయోజనాల గురించి మరింత తెలుసుకోవడానికి వారి సమీప డీలర్షిప్‌ను సందర్శించాలని హెూండా ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 2025 హెరీండా యాక్టివా ధర రూ.80,950 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. యాక్టివాలో పవర్ తాజా ఓబీడీ- 2బీ ఉద్గార నిబంధనలకు అనుగుణంగా అప్‌డేటెడ్ 109.51 సీసీ సింగిల్-సిలిండర్ ఇంజిన్ ద్వారా వస్తుంది. ఈ స్కూటర్ 8,000 ఆర్‌పీఎం వద్ద 7.8 బీహెచ్‌పీ, 5,500 ఆర్‌పీఎం వద్ద 9.05 ఎన్‌ఎం పీక్ టార్క్ వద్ద పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి ఐడిల్ స్టార్ట్/స్టాప్ సిస్టమ్‌తో అప్‌డేట్ చేశారు. ముఖ్యంగా బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన కొత్త 4.2 అంగుళాల టీఎఫ్‌టీ డిస్ప్లే ద్వారా నావిగేషన్, కాల్, ఎస్ఎంఎస్ అలెర్ట్స్ మరిన్ని ఫంక్షన్లను అందిస్తుంది. ఈ స్కూటర్ యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్ కూడాఉంటుంది. 2025 హెరీండా యాక్టివా ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న హెచ్ఎంఎస్ఐ డీలర్ల వద్ద అందుబాటులో ఉంది. ఈ స్కూటర్ టీవీ జూపిటర్, హీరో ప్లెజర్ ప్లస్ వంటి స్కూటర్లకు గట్టి పోటీనిస్తుంది.

హెరీండా యాక్టివా 125 2025 హెరీండా యాక్టివా 125 ధర డీఎల్ఎక్స్ వేరియంట్ ధర రూ.94,922 నుంచి, హెచ్-స్మార్ట్ వేరియంట్ ధర రూ.97,146 (ఎక్స్- షోరూమ్) వరకు ఉంటుంది. 2025 హెరీండా యాక్టివా 125 పై పవర్ అప్ గ్రేడ్ చేసిన 123.92 సీసీ, సింగిల్- సిలిండర్ ఇంజిన్‌తో వస్తుంది. యాక్టివా 125 కూడా ఓబీడీ 2బీ అప్‌డేటెడ్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ స్కూటర్ 8.3 బీహెచ్‌పీ, 10.15 ఎన్‌ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మోటారు మెరుగైన ఇంధన సామర్థ్యంతో ఐక్లింగ్ స్టాప్ సిస్టమ్లో కూడా వస్తుంది. 2025 యాక్టివా 125 బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన కొత్త 4.2 అంగుళాల టీసీటీ డాష్ బోర్డ్ ఆకట్టుకుంటుంది. హెరీండా రోడిసింక్ యాప్ సపోర్ట్ చేసే ఈ స్కూటర్‌లో నావిగేషన్, కాల్/మెసేజ్ అలెర్ట్ వంటి ఫీచర్లు ఆకర్షిస్తాయి. ఈ స్కూటర్‌లో యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్ ఉంది.

## టాస్ గెలిచి కాటేరమ్మ కొడుకుల చేతికి బ్యాట్ అందించిన ముంబై!

ఐపీఎల్ 2025 సీజన్ వేడి రేగుతున్న తరుణంలో, హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ (%వీ×%), పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూ=ు%) ఈ రోజు వాంఖడే స్టేడియంలో 33వ మ్యాచ్‌లో ఢీకొనబోతున్నాయి. టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఇది రెండు జట్లకూ ఎంతో కీలకమైన పోరుగా మారింది. ఎందుకంటే, ఇరు జట్లు కూడా ఈ సీజన్ తొలి ఆరు మ్యాచ్‌ల్లో చెరో రెండు విజయం మాత్రమే సాధించగా, పాయింట్ల పట్టికలో ముంబై ఏడవ స్థానంలో, హైదరాబాద్ తొమ్మిదవ స్థానంలో కొనసాగుతున్నాయి.ముంబై ఇండియన్స్ గత మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సత్తాచాటింది. ముఖ్యంగా 19వ ఓవర్లో మూడు రనౌట్లు చేసి 12 పరుగుల తేడాతో విజయాన్ని చేజిక్కించుకుంది. ఆ మ్యాచ్‌లో ముంబై బౌలర్లు, ఫీల్డర్లు చాకచక్యంగా రాణించారు. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. అభిషేక్ శర్మ ఐపీఎల్ చరిత్రలో భారత ఆటగాడిగా అత్యధిక వ్యక్తిగత స్కోరు అయిన 141 పరుగులు (55 బంతుల్లో) చేసి సంచలనం సృష్టించాడు. అతని అద్భుతమైన ఇన్నింగ్స్‌తో %ూ=ు% 246 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలో ఛేదించి అరుదైన విజయాన్ని నమోదు చేసింది. ఈ రోజు జరిగే మ్యాచ్‌ను ముంబై అభిమానులు, హైదరాబాద్ అభిమానులు పెద్ద ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. స్టాండింగ్స్ పరంగా చూస్తే, ముంబైకి ం0.104 నెట్ రన్ రేట్ ఉన్నప్పటికీ, %ూ=ు% నాలుగు పరాజయాలతో -1.245 నెట్ రన్ రేట్‌తో అట్టడుగు స్థానానికి చేరింది. ఇది ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ తర్వాత రెండవ చెత్త రికార్డు కావడం గమనార్హం.ఈ నేపథ్యంలో ముంబై వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తమ గెలుపు పరంపరను కొనసాగించేందుకు పూర్తి శక్తితో పోటీ పడనున్నాయి. ఒకవైపు హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ముంబై ఫామ్‌ను కొనసాగించాలని భావిస్తుండగా, మరోవైపు పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని %ూ=ు% ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఈ మ్యాచ్ నెగ్గే జట్టుకు పాయింట్ల పట్టికలో మరింత ముందుకు వెళ్లే అవకాశం లభిస్తుంది. ఫలితంగా ఈ పోరు అభిమానులకు ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా సాగనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ప్లేయింగ్ %శ×%): ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ (%ష%), ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్ (సి), హర్షల్ పటేల్, జీషన్ అన్సారీ, మహ్మద్ షమీ, ఎషాన్ మలింగముంబై ఇండియన్స్ (ప్లేయింగ్ %శ×%): ర్యాన్ రికెల్టన్(%ష%), విల్ జాక్స్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(%ఙ%), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా, కర్ణ్ శర్మ

**Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..**